జోగిపేట పరిధిలోనే ఎక్కువ పోక్సో కేసులు

జోగిపేట, జనవరి20, ప్రభాతవార్త:
జోగిపేట సర్కిల్ పరిధిలో ఫోక్సో కేసులు అధికంగా నమోదవున్నాయని సంగారెడ్డి డిఎస్పీ రమేష్ కుమార్ తెలిపారు. ముఖ్యంగా యవ్వనం ప్రారంభదశలో యువతీయువకుల తప్పుడు నిర్ణయాలవల్లే ఈ పరిస్థితి ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఆకర్షణలో తప్పుడు నిర్ణయాలవల్ల భవిష్యత్తులో ఏర్పడే పరిణామాలపై సరైన అవగాహన లేకపోవటం ఇందుకు ప్రధాన కారణమని ఆయన అన్నారు. ఈ పరిస్థితిని నిలువరించేందుకు చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ ద్వారా పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా యుక్త వయసులో ఉన్న విద్యార్థులకు యుక్త వయసులో ఎలా మెసలుకోవాలి, ఎలా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలే విషయాలను తెలియచెప్పనున్నాని ఆయన పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలో దాదాపు ప్రతి విద్యార్థికి యుక్తవయసులో తమ వ్యవహశైలి ఏవిధంగా ఉండాలనేదానిపై అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

29న విద్యా కమిటీ చైర్మన్‌ల ఎన్నిక

న్యాల్‌కల్, జనవరి 20, ప్రభాతవార్త:
ఈ నెల 29వ తారీఖున మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆ్రథమిక పాఠశాలల్లో విద్యా కమిటి చైర్మన్‌ల ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సచ్చితానందరెడ్డి, పి బెజ్జమ్మలు వేరు వేరు ప్రకటనలో పేర్కొన్నారు. 29న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎన్నికల్లో ఓటర్లుగా విద్యార్థుల తల్లి లేదా తండ్రి, లేదా సంరక్షులు ఉంటారన్నార. ఓటర్ల జాబితాను అనుసరించి ఎన్నికలు ఉంటాయన్నారు. విద్యా కమిటి కార్యవర్గాన్ని (చైర్మన్, వైస్ చైర్మన్) 29న మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రకటిస్తామని, అదే రోజు తొలి సమావేశం మధ్యాహ్నం 2గంటలకు నిర్వహిస్తామన్నారు. ఎన్నికలకు విద్యార్థుల తల్లి, తల్లి, సంరక్షులు హాజరై పాఠశాల యాజమాన్య కమిటిని ఎన్నికుని విద్యా ప్రమాణాల మెరుగుకు తమ వంతు సహకారం అందించాలని ప్రధానోపాధ్యాయులు సచ్చిదానందరెడ్డి, పి బుజ్జమ్మలు సూచించారు.

ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్షలు

నర్సాపూర్,జనవరి 20.ప్రభాతవార్త:
నర్సాపూర్ పట్టణంలో శనివారం నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని ఎంఈఓ బుచ్యానాయక్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో రెండు నవోదయ ప్రవేశ పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈమేరకు నర్సాపూర్ జడ్‌పిహెచ్‌ఎస్ బాలుర పాఠశాల, విష్ణు పబ్లిక్ స్కూల్ లో నిర్వహించామని తెలిపారు. కాగా ఈ రెండు సెంటర్లలో మొత్తం 376 మంది విధ్యార్థులు హాజర కావాల్సి ఉండగా ఇందులో 133 మంది విధ్యార్థులు గైరాహజరు అయ్యారని తెలిపారు. కాగా మిగ తా 243 మంది విధ్యార్థులు ఈ నవోదయ ప్రవేశ పరీక్షలు రాయగా ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు. ఈమేరకు విష్ణు పబ్లిక్ స్కూల్ సెంటర్‌లో 208 మంది విధ్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 134 మంది విధ్యార్థులు హాజరయ్యారని, అదేవిదంగా నర్సాపూర్ బాలుర ఉన్నత పాఠశాలలో 168 మంది విధ్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 109 మంది విధ్యార్థులు హాజరయ్యి ఈ నవోదయ ప్రవేశ పరీక్షలు రాశారని ఎంఈఓ బుచ్యానాయక్ తెలిపారు.

ఇసుక ఫిల్టర్‌లను పరిశీలించిన అధికారులు

ఎర్దనూర్‌లో ఇసుక ఫిల్టర్‌లను పరిశీలిస్తున్న తహసీల్దార్

కంది, జనవరి 20, ప్రభాతవార్త:
మండలంలోని ఎర్దనూర్‌లో ఇసుక ఫిల్ట ర్‌ను శనివారం తహసీ ల్దార్‌న విజయ లక్ష్మి, సంగా రెడ్డి రూరల్ సిఐ సుధీర్‌కుమార్, ఇంద్ర కరణ్ ఎస్‌ఐ మహేశ్వర్ రెడ్డిలు ఆర్‌ఐ వెంక రామరెడ్డితో పరిశీలించారు.

కొమురవెల్లి, జనవరి 20, ప్రభాతవార్త:
రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి క్షేత్రం బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. సంక్రాంతి తర్వాత వచ్చే మొదటి అదివారం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి. ఈ ఉత్సవాల్లో స్వామి వారి కళ్యాణం, పట్నం వారం, లష్కర్ వారం, మహాశివరాత్రి రోజున పెద్ద పట్నం, అగ్నిగుండాలు నిర్వహిస్తారు. మొదటి వారం 50 వేలకుపైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అలయ పాలకమండలి సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కొమురవెల్లిలోని మల్లికార్జున స్వామి క్షేత్రం బ్రహ్మోత్సవాల ప్రకారం సంక్రాంతి తర్వాత వచ్చే మొదటి అదివారంతో స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. అలయ అచార, సంప్రదాయాల ప్రకారం సంక్రాంతి తర్వాత వచ్చే మొదటి అదివారంతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి. ఈనెల 21న నిర్వహించే పట్నం వారంతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ అదివారం అదిక సంఖ్యలో హైదారాబాద్‌కు భక్తులు మల్లన్న పేరిట

-భారీగా తరలిరానున్న భక్తులు
-ఇబ్బందులు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు

సట్టీ దీక్షలను 41 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో చేపడతారు. పట్నం వారం స్వామి వారిని దర్శించుకున్న అనంతరం అ దీక్షలు విరమిస్తారు. స్వామి వారితో పాటు పట్నం వేసి గుట్టపై ఉన్న ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పిస్తారు. పట్నం వారానికి భక్తులు వేలాది తరలివ చ్చే అవకాశం ఉండడంతో సిద్దిపేట సీపీ డా॥అనురాధ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

పెద్ద పట్నం, అగ్నిగుండాలు

ఈనెల 22న సోమవారం స్వామి వారి కళ్యాణం వేదిక వైభవంగా పెద్దపట్నం,అగ్నిగుండాల కార్యక్రమాన్ని అలయ వర్గాలు నిర్వహించనున్నాయి. అలయ సంప్రదాయం మేరకు హైదారాబాద్ ఒగ్గు పూజారుల అధ్వర్యంలో అలయ వర్దాల పర్యవేక్షణలో వీటిని నిర్వహిస్తారు. పట్నం వారానికి తరలివచ్చిన భక్తులు పెద్దపట్నం,అగ్నిగుండం కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కొండపోచమ్మ, నల్లపోచమ్మ అలయాలకు వెళ్లి అక్కడ బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అలయ ఈవో బాలాజీ, అలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్,అర్చక, ఒగ్గు పూజారాల అధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు పూర్తి చేశారు.

ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టు పార్టీ

సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సంబశివరావును సన్మానిస్తున్న నాయకులు

-సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

జహీరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:
ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది కమ్యూనస్టు పార్టీ అని సిపిఐ మాత్రమే అని ఎమ్మెల్య కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగ సన్మానించారు. శనివారం జహీరాబాద్ పట్టణ శివారులోని భరత్‌నగర్‌లో సిసిఐ జిల్లా సమావేశినికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత 70 సంవత్సరాలుగా సిసిఐ పార్టీ పేదల గొంతుగా వ్యవహరిస్తోందన్నారు. దేశంలో పేదరికం పోలేదని ఎన్నికల్లో ప్రజలు డబ్బులు తీసుకుని ఓట్లు వేయడమే ఇందుకు ఉదరహించారు. కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు అధికారం లేకున్నా ఒకే పార్టీలో ఉంటూ పేదల కోసం తపిస్తున్నారన్నారు. పదవుల కొరకు పార్టీలు మారితే మానవత విలువలకు తూట్లు పొడిచినట్లేనని, తల్లిపాలు తాగి రొమ్మును గుద్దినట్టేఅని విస్మయం వ్యక్తం చేశారు. శాసన సభ, పార్లమెంట్ ఎన్నికల్లో డబ్బు ప్రధాన పాత్ర పోషిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన పార్టీలు విచ్చల విడిగా డబ్బులు వెదజల్లుతున్నారని విచారం వ్యక్తం చేశారు. కమ్యూనిస్టు పార్టీపై ప్రజలకు సదాభిప్రాయం ఉన్నా డబ్బు ప్రభావంతో ఎన్నికల్లో విజయం సాధించలేకపోతున్నట్లు గుర్తు చేశారు. శాసన సభలో తానొక్కడినే పార్టీ తరఫున శాసన సభ్యుడిగా ఉన్నానని, ప్రజల గొంతును సభలో వినిపిస్తామన్నారు. తెలంగాణను తన జాగీరుగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మార్చుకుని నిరంకుశ పాలన సాగించారని తీవ్రంగా విమర్శించారు. ప్రజా ఉద్యమాలను ఉక్కు పాదంతో అణిచివేసి ప్రజల గొంతును వినిపించకుండా అణిచి వేశారన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి ప్రకాష్‌రావు, జిల్లా ఇంచార్జి ఈటి నరసింహ, సిద్దిపేట సిపిఐ అధ్యక్షులు మంద పవన్, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జలాలోద్దిన్, డివిజన్ కార్యదర్శి కే నర్సింలు, జిల్లా నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రెండేసి చోట్ల ఉన్న ఓట్లను తొలగించాలి

అప్పజిపల్లిలో ఓటరు నమోదును పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షి షా

-ఓటరు నమదు శిబిరంలో కలెక్టర్ రాజర్షిషా

కొల్చరం, జనవరి 20, ప్రభాతవార్త:
రెండు చోట్ల ఓటు హక్కు వారి ఓటను ఒక చోట వారి పేరును తొలగించేసేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచంచారు. శనివారం మండల పరిధిలోని అప్పజిపల్లి గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో బిఎల్‌ఓలు అందుబాటులో ఉంటారని, కొత్తగా ఓటు నమోదు కొరకు ఫారం 6ను. ఓటులో మార్పు చేర్పుల కొరకు ఫారం 8ని వినియోగించాలన్నారు. ప్రజలు అందచేసిన ధరఖాస్తులను ఎప్పటికి అప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలపై గ్రామాల్లో చాటింపు వేయించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బూతు స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు ఇంటింటా సర్వే చేపట్టి అర్హులైన వారు ఓటును నమోదు చేసుకునేలా చూడాలని సూచించారు. ఓటర్ టర్న్ అవుట్ తక్కువగా ఉన్న చోట ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఓటరు జాబితాలో రెండేసి ప్రాంతాల్లో ఓటు హక్కు ఉన్న వారిని గుర్తించి తొలగించాలని ఆదేశించారు. కుటుంబంలోని వారు ఓట్లు ఒకే పోలింగ్ బూత్‌లో ఉండేలా ఉండేలా చూడాలని వివరించారు. మృతి చెందిన వార మరణ దృవపత్రాన్ని కుటుంబ సభ్యులను నుంచి సేకరించి క్షణంగా పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్‌డిఓ శ్రీనివాసులు, తహసీల్దార్ గఫార్ మియా, ఎంపిడిఓ గణేశ్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నాగ వర్ధన్, ఆర్‌ఐ ప్రభాకర్, రెవిన్యూ సిబ్బంది, బిఎల్‌ఓ సూపర్‌వైజర్లు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న న్యాయవాదులు

నారాయణఖేడ్, జనవరి 20 ప్రభాతవార్త:
చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నారాయణఖేడ్ ప్యానల్ న్యాయవాదులు జీవన్‌కుమార్, రాజు, సుధాకర్, యాదవ్‌లు ప్రజలకు అవగాహన కల్పించారు. శనివారం నారాయణఖేడ్ మండల పరిధిలోని అబ్బెంద, చాప్టా, సిర్గాపూర్ మండలం ఉజలంపాడ్ తదితర గ్రామాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీవిల్ కోర్టు న్యాయవాదులు జీవన్‌కుమార్, రాజు, సుధాకర్ తదితరులు మాట్లాడుతూ సమాజంలో విద్యార్థినిలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటిని ఎలా పరిష్కరించుకోవాలి, మద్యం తాగి వాహనాలు నడిపితే ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో తదితర వాటిపై అవ గాహన కల్పించారు. ఎవరైనా సరే చట్టానికి లోబడి ఉండాలని చట్టానికి అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. చట్టం ముందు అందరు సమానులేనని కుల,మాత, వర్గ బేధాం లేకుండా అందరూ సమానులేనన్నారు. చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే గ్రామాల్లోనే పరిష్కరించుకో వాలని కోట్లాడుకుని కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టు తిరుగవద్దని సూచించారు. పంచాయతీ రాజ్ చట్టం వివిధ చట్టాలపై ప్రజలకు తెలియజేశారు. చట్టాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకున్నపుడే సమాజం బాగుపడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజు, సుధాకర్, యాదవ్, సర్పంచ్‌లు, కార్యదర్శులు, మండల లీగల్ కమిటీ సభ్యులు సంజీవ్, శ్రీను, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

అందోల్‌లో కిడ్నాప్ అయిన వ్యక్తి మృతి...

-రామాయంపేట మండలం కోనాపూర్‌లో లభ్యమైన మృతదేహం

రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 20, ప్రభాతవార్త ః
ఈనెల 19న శుక్రవారం నాడు సంగారెడ్డి జిల్లా అందోల్‌లో కిడ్నాప్‌కు గురైన ఓ వ్యక్తి మృతదేహం శనివారం నాడు మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామ శివారులోని చెరువు వద్ద లభించింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా జోగిపేటకు చెందిన చాకలి మల్లేశం శుక్రవారం నాడు ఉదయం ఐదు గంటల ప్రాంతంలో స్కూటీపై వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని దుండగులు కిడ్నాప్ చేసి కారులో తీసుకెళ్లారు. మల్లేశం కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామ శివారులోని చెరువు గట్టుపై మల్లేశం మృతదేహం లభ్యమైంది. విషయాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అట్టి మృతదేహానిన కిడ్నాప్‌కు గురైన చాకలి మల్లేశం మృతదేహంగా గుర్తించారు. మల్లేశంను హత్యచేసిన దుండగులు మృతదేహాన్ని పెట్రోల్ పోసి దహనం చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. కాగా జోగిపేటకు చెందిన మల్లేశం గత సంవత్సరం క్రితం అందోల్‌లో డబుల్‌బెడ్‌రూమ్ రావడంతో భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. జోగిపేట పోలీస్‌స్టేషన్ వద్ద మృతుడు మల్లేశం లాండ్రీ షాప్ నడుపుతూ జీవనం కొనసాగించేవాడు. కాగా మృతుడి భార్యకు గల అక్రమ సంబంధాలే మల్లేశం హత్యకు గల కారణాలుగా పోలీసులు అనుమానిస్తున్నా రు. హత్యకేసులో అనుమానం ఉన్నవారిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.

ప్రత్యేక శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి

సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 20, ప్రభాతవార్త:
18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సూచించారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఓటరు నమోదు తీరును కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ శిబిరానికి ఎన్ని ఫారం 6, ఫారం 8 పత్రాలు వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంత మంది విద్యార్థులు విద్యను ఆర్జిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యను అందుకుంటున్న విద్యార్థులందరూ ఓటు నమోదు చేసుకునేలా చూడాలని ఆదేశించారు. ప్రజలు ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, అందుకు అధికారులు తమ వంతు కృషి సల్పాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి సూచించారు.

నకిలి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

చిన్నశంకరంపేట,జనవరి 20,ప్రభాతవార్త:
మండల పరిధిలోని విత్తన డీలర్లు నకిలి విత్తనాలను విక్రయిస్తే దుకాణ అనుమతులు రద్దు చేసి నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవీణ్ తెలిపారు. శనివారం చిన్నశంకరంపేటలోని అగ్రో విత్తనాల కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.గడువు తీరిన విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించరాదన్నారు.విక్రయానికి సంబంధించి రైతులకు విధిగా రసీదు అందచేయాలని తెలిపారు. దుకాణాలలో ఎరువుల వివరాలతో పాటు స్టాక్ బోర్డును ఏర్పాటు చేసి అందులో వివరాలను పొందుప ర్చాలన్నారు. ఆయన వెంట ఏవో శ్రీనివాస్, ప్రవీణ్ గుప్తాలు ఉన్నారు.

చిన్నశంకరంపేటలో అగ్రో విత్తనాల కేంద్రంలో రికార్డులను పరిశిలిస్తున్న వ్యవసాయాధికారి ప్రవీణ్

దర్శనానికి వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలి

-ఎగ్జిట్ వైపు నుంచి ఎవరిని దర్శనానికి పంపొద్దు
-క్యూలైన్‌లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
-పట్నం వారం సందర్భంగా పటిష్టమైన బందోబస్తు
-సిద్దిపేట సిపి డా॥అనురాధ

పట్నం వారం సందర్భంగా మల్లన్న సన్నిధి పరిసరా ప్రాంతాలను పరిశీలిస్తున్న సీపీ డా॥అనురాధ

కొమురవెల్లి, జనవరి 20, ప్రభాతవార్త :
భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సిద్దిపేట సీపీ డా॥అనురాధ పోలీసు అధికారులను అదేశించారు. మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి అదివారం పట్నం వారం సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లపై సీపీ డా॥అనురాధ శనివారం పరిశీలించారు. స్వామి వారి దేవాలయ పరిసరా ప్రాంతాలను, దర్శన ప్రాంతాలను, వీఐపీ పార్కింగ్, జనరల్ పార్కింగ్, దర శ్నన ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పట్నం వారం మొదటి అదివారం సందర్భంగా విధులు కేటాయించిన అధికారులు, సిబ్బంది సరియైన సమయానికి వచ్చి విధులు నిర్వహించాలన్నారు. దర్శనానికి వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. బందోబస్తు విషయంలో కానీ ఏ విషయంలోనైనా ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే చేర్యాల సీఐ, హుస్నాబాద్ ఏసీపీ, కొమురవెల్లి ఎస్‌ఐలకు ఫోన్ చేసి తెలుపాలన్నారు. ఎగ్జిట్ వైపు నుంచి ఎవరిని దర్శనానికి పంపొద్దన్నారు. క్యూలైన్‌లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. బందోబస్తు నిర్వహించే అధికారులు, సిబ్బంది రిలీవర్ వచ్చేంత వరకు అ ప్రదేశాన్ని వదిలి వెళ్లొద్దన్నారు. ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది రోడ్లపై వాహనాలు నిలపకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ పార్కింగ్ ప్రదేశాలకు పంపించాలన్నారు. దొంగతనాలు, పిక్ ప్యాక్టింగ్ జగరకుండా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. సీసీ కెమె రాల కమాండో కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు నిఘా ఉంచాలన్నారు. బందోబస్తు నిర్వహించే సిబ్బందికి వసతి, భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. మొదటి వారం పట్నం వారం సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బందోబస్తును 2 సెక్టార్లుగా విభజించినట్లు తెలిపారు. అడిషనల్ డీసీపీలు 2, ఎసీపీలు 4, సీఐలు 14, ఎస్‌ఐలు 28, ఎఎస్‌ఐలు ఇతర సిబ్బంది 510 మందితో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. అమె వెంట పోలీసు అధికారులు అందె శ్రీనివాసరావు, మల్లారెడ్డి, రామచంద్రరావు, సుభాష్‌చంద్రబోస్,సతీష్, ప్రసన్నకుమార్, రవీందర్‌రాజు,సత్యనారాయణరెడ్డి, నాగరాజు తదితరులు ఉన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

-ఓటర్ల జాబితాల్లో ఓటరు చిరునామ మార్పులకు సదావకాశం : ఖేడ్ ఆర్డీఓ వెంకటేష్

ఓటర్ల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న ఆర్డీఓ వెంకటేష్

నారాయణఖేడ్, జనవరి 20 ప్రభాతవార్త:
ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ డివిజనల్ అధికారి వెంకటేష్ అన్నారు.శనివారం కల్హేర్ మండల పరిధిలోని కృష్ణాపూర్ గ్రామంలో నిర్వహించిన (స్పెషల్ కాంపేయిన్ రోజు) ఓటర్ల శిబిరాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఓటరు శిబిరంలో నారాయణఖేడ్ డివిజన్‌ల్ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాల్లో తప్పులు దోర్లకుండా మార్పులు చేర్పులు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. శనివారం ఆదివారం రెండు రోజుల్లో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని, ఇది వరకు ఓటర్ల జాబితాలో పేర్లు లేనట్లయితే నూతనంగా దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. ఓటర్లు నియోజకవర్గంలోని, వేరే నియోజకవర్గం లేదా వేరే రాష్ట్రం నుంచి కాని ఇల్లు లేదా చిరునామా మారినట్లయితే ఫారం 8 ని పూరించి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ అవకాశం కోసం ఓటర్లు తమకు దగ్గరలోని బూత్ స్థాయి అధికారిని సంప్రదించాలని ఆర్డీఓ సూచించారు. ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల శిబిరంలో ఓటర్లకు తాగునీటి, వసతి ఏ ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని ఆర్డీఓ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్హేర్ తహశీల్దార్ బాలశంకర్, సూపర్‌వైజర్స్, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్ టౌన్, జనవరి 20 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని, క్యూరింగ్ చక్కగా చేసి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట స్థానిక కౌన్సిలర్ బొగ్గుల చందు, వార్డు అధ్యక్షుడు బాకి స్వామి, సోషల్ మీడియా అధ్యక్షుడు కరీం, నాయకులు అటుకూరి స్వామి తదితరులు ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే గెలుపు

సమావేశంలో మాట్లాడుతున్న సర్దార్‌ఖాన్

గజ్వేల్, జనవరి 20 (ప్రభాతవార్త): రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి గెలుపు సాధించడం ఖాయమని యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా తెలంగాణ ప్రజలపై ద్వేషం పెంచుకొని బిఆర్ఎస్ అగ్రనేతలు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. దొరపోకడలకు విసిగిపోయిన ప్రజలు బిఆర్ఎస్‌ను ఓడించారని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో అభివృద్ధి చేసింది గోరంత అయితే పబ్లిసిటీ మాత్రం కొండంత ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో తెచ్చిన సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసి మీడియా గొంతు నొక్కి ప్రజల పక్షాన పోరాటం చేసిన వారిపై, ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించిన బిఆర్ఎస్ నేతలు నేడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను మరోసారి ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు అజ్గర్, సుదర్శన్, సమీర్, దప్పు గణేష్, అహ్మదీపూర్ బాలగౌడ్, మామిడ్యాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దీపాలు వెలిగించి భక్తిని చాటుకుందాం

కార్యక్రమంలో మాట్లాడుతున్న రామరాజు

గజ్వేల్, జనవరి 20 (ప్రభాతవార్త): అయోధ్య శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ రోజు ఐదు దీపాలు ప్రతి ఒక్కరు వెలిగించాలని శ్రీ రామకోటి భక్తసమాజం సంస్థ అధ్యక్షుడు రామకోటి రామరాజు తెలిపారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని శ్రీ మురళీ కృష్ణాలయంలో గల రామాలయంలో దీపాలను వెలిగించి తమ సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 500 సంవత్సరాల కళ నెరవేరబోతున్న శుభసందర్భంగా ఈనెల 22న ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించాలన్నారు. ఈ రోజు ప్రతి హిందూ బంధువుకు దీపావళి అన్నారు. ఆరోజు రామనామ స్మరణతో గడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణాలయం అధ్యక్షుడు ఎలగందుల రామచంద్రం, దూబకుంట మెట్రాములు, అత్తెల్లి లక్ష్మయ్య, దార రామచంద్రం, అయిల మహేందర్ పాల్గొన్నారు.

దళిత మహిళా సర్పంచ్‌పై దౌర్జన్యం సరికాదు

-పెత్తందారులపై ఎస్సీఎస్టీ కేసు నమోదు చేయాలి

-కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 20, ప్రభాతవార్త: పరిశ్రమకు అనుమతి ఇచ్చారన్న ఆక్కసుతో వడ్డేపల్లి దళిత మహిళా సర్పంచ్ ముఖగల స్వరూపపై అగ్రకుల పెత్తందారులు దౌర్జన్యం చేయడం సరికాదని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సంగారెడ్డిలో మానిక్ మాట్లాడుతూ శుక్రవారం అదే గ్రామానికి చెందిన అగ్రకుల పెత్తందారులు సర్పంచ్ స్వరూపను గ్రామ సభకు పిలిచి దైర్జన్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమలు పెట్టాలంటే ప్రభుత్వ శాఖల అనుమతులు ఇస్తేనే పరిశ్రమల ఏర్పాటుకు తాము అనుతులు ఇవ్వడం సాధ్యమవుతుందని గుర్తు చేశారు. పరిశ్రమలు వద్దనుకుంటే ప్రభుత్వంపై వత్తిడి తేవాలి కాని దళిత మహిళ సర్పంచ్‌పై దౌర్జన్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దౌర్జన్యం చేసిన పెత్తందారులపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసును నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మానిక్ డిమాండ్ చేశారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోలనకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

నాణ్యమైన విద్య అందించాలి

ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి విజయశేఖర్‌రెడ్డి

చిన్నశంకరంపేట,జనవరి 20,ప్రభాతవార్త: విద్యార్థులకు అద్యాపకులు నాణ్యమైన విద్యనందించేలా కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి విజయశేఖర్ రెడ్డి సూచించారు. శనివారం చిన్నశంకరంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. వచ్చే నెలలో జరిగే ప్రయోగ పరిక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలని, వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలన్నారు. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆయన వెంట కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర, ఉపాధ్యాయుడు వేణు ఉన్నారు.

సర్పంచ్‌లకు రావలసి బకాయిలు అందేలా చూస్తాం

పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసినా ప్రజలకోసం సేవ చేయాలి : ఎమ్మెల్యే సబితారెడ్డి

కందుకూరు మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితారెడ్డి, హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

కందుకూరు, జనవరి 20, ప్రభాతవార్త: గ్రామ పంచాయతీలకు రావలసిన బకాయిలను అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పంచాయతీల పాలక వర్గాల పదవీకాలం ముగియనున్నా నేటి ప్రజా ప్రతినిదులు తమ అనుభవాలను గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలని మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యులు పి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం కందుకూరు మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు మంద జ్యోతి పాండు అధ్యక్షతన మండల సమావేశ ప్రాంగణంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అథిదిగా హాజరైన సబితారెడ్డి సమావేశంలో సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు అధికారులచేత సమాదానాలు ఇప్పించడంతో పాటు అయా అంశాలపైన తాను స్పందించారు. నేటి పంచాయతీ పాలకవర్గాల పనితీరు అమోఘమని ఈ పర్యాయం ఎన్నికైన ప్రజాప్రతినిదులంతా యువతఅని గ్రామాల అభివృద్ధిలోను కరోన కష్టకాలంలోను వారు చూపిన చొరవ మరువలేనిదన్నారు. అంతకు ముందు అంశాల వారిగా జరిగిన పద్దులపైన సభ్యులు అడిగిన ప్రశ్నలపై సప్పందిస్తు మండలంలోని ప్రభుత్వ, అసైన్ భూములలో అక్రమ మట్టి తవ్వకాలను, మట్టి రవాణాను అరికట్టాలని అక్రమార్కులపై అవుసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎవ్వరి సిఫార్సులు పరిగనలోకి తీసుకోకుండా నిబందనలమేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ అనుబంద పరిశ్రమలకు ఉచిత విద్యుత్ అందించేలా ప్రభుత్వం చూడాలని గ్రామాలలో పాడిరైతులు ఉపయోగించే శాప్ కట్టర్ లకు మీటర్‌లు బిగంచాలని చూడడం బాదాకరమని రెక్కాడితే డొక్కాడని రైతన్నకు ఇది గుడిబండగా మారనున్నదని గడికోత యంత్రాలు ఉపయోగించే రైతులపై విజిలెన్ దాడులను నిలిపివేయాని యదావిదిగా కొనసాగేలా చూడాలని సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఎఇ రమేష్ స్పందిస్తు రైతులు మీటర్‌డిడి కింద రూ 7.500 డిడి చెల్లించవచ్చని అదనంగా ఎవ్వరూ చెల్లించరాదని సూచించారు. మండలంలోని చెర్వుల, కుంటల కట్టలపై పెరిగిన చెట్లును తొలగించాలని కట్టల పటిష్టతను కాపాడాలని సూచించారు. ఫార్మా పరిదిలోకి వచ్చే గ్రామాలకు ప్రత్యేక పోలీస్టేషన్ ఏర్పాటు చేస్తు అపోలీస్టేషన్‌ను అన్ని గ్రామాలకు అనుకూలంగా ఏర్పాటు చేయుండా మారుమూలగా ఉన్న మేడిపల్లిలో ఏర్పాటు చేయడం వలన మరోవైపు ఉన్న గ్రామాల ప్రజలు ఇబ్బందిగా మారిందని ముచ్చర్ల, సాయిరెడ్డిగూడ, మీర్ఖాన్‌పేట తదితర గ్రామాల ప్రజలు సుమారు మూడు పోలీస్టేషన్ పరిదులను దాటివెల్లవలసి వస్తుందని ఉదయం వెలితేగాని సాయంత్రం రాలేక పోతున్నారని కవాణా సౌకర్యాలు తేక ఇబ్బందలు పడవలసి వస్తుందని ముచ్చర్ల, మీర్ఖాన్‌పేట గ్రామాల ఎమపిటిసి లు మల్లేష్, కాకి రాములు సభద్యుష్టికి తేగా అధికారులతో మాట్లాడి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంఎల్ఎ సబితారెడ్డి హామీఇచ్చారు. మీర్ఖాన్‌పేట, కందుకూరు రోడ్డు నిర్మానం జరుగుతుండగా రోడ్డుపైన విద్యుత్ స్తంబాలు రోడ్డు నిర్మానానికి ప్రతిబందకంగా మారాయని రోడ్డుపైన ఉన్న స్తంబాల వలన ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాహనదారులు స్పంబాలను గుద్దుకుని మరనించారని సభ్యులు వాపోయారు. ఈ విషయంలో అయా శాఖలు అర్‌అండ్‌బి మరియు టిఎస్ఐఐసి శాఖలు చొరవచూపి తక్షనం పరిష్కారం చేయాలని సబితారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జ్యోతి తోపాటు జెడ్పిటిసి జంగారెడ్డి, వైస్ఎంపిపి జి శమంతప్రభాకర్‌రెడ్డి, ఎఎంసి చేర్మెన్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ చంద్రశేఖర్, తహసీల్దార్ గోపాల్, ఎంపిడిఓ వెంకట్‌రాములు, డిఇఇలు జగన్‌మోహన్‌రెడ్డి, కెవిఎన్‌రెడ్డి, తో పాటు అయా శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

అంతా రామమయం...

ఆమనగల్లు, జనవరి20, ప్రభాతవార్త: అయోధ్య రామజన్మ భూమి క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో గడప గడపకు అంక్షితల పంపిణీ కార్యక్రమం భక్తిశ్రద్దల మధ్య కన్నుల పండువగా కొనసాగుతుంది. మహిళా భక్తులు మంగళహా రతులు పట్టి హిందూ సంప్రదాయబద్దంగా అక్షింతలకు స్వాగతం పలికి వాటిని స్వీకరించారు. అక్షింతల పంపిణి కార్యక్రమంలో కౌన్సిలర్ తల్లోజు విజయ్‌కృష్ణ పాల్గొన్నారు. భజనలు, కీర్తినలు ఆలకించి అక్షింతలు పంపిణి చేశారు. అక్షింతల పంపిణి కార్యక్రమంతో ఆప్రాంతమంతా రామనామ స్మరణమా రుమ్రోగిపోయింది. అయోధ్య నగరంలోని రామమందిరంలో జనవరి 22న జరిగే రామ్‌లల్లా ప్రాణప్రతిష్టతను కౌన్సిలర్ విజయ్‌కృష్ణ వివరించి ఆరోజున అవలంభించవలసిన విషయాలను తెలియపరిచారు. ప్రాణప్రతిష్ట సంధర్భంగా భక్తులు 5జ్యోతులను వెలిగించాలని విజయ్‌కృష్ణ వివరించారు. పెరికేటి యాదయ్య, నాగిళ్ళ యాదయ్య, నాగిళ్ళ వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

మంత్రి దామోదరం సందడి

ఆమనగల్లు, జనవరి20, ప్రభాతవార్త: రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి దామోదరం రాజనర్సింహ్మా శనివారం ఆమనగల్లులో సందడి చేశారు. వేరే ప్రాంతానికి వెళుతుండగా మార్గమధ్యలో ఉన్న ఆమనగల్లులో పార్టీ శ్రేణులను కలుసుకున్నారు. మంత్రి రాక విషయం తెలుసుకున్న కాంగ్రేస్‌పార్టీ శ్రేణులు పట్టణ శివారులోని ఫుడ్‌ల్యాండ్ రెస్టారెంట్ వద్ద మంత్రికి స్వాగతం పలికేందుకు గుమ్మిగూడారు. విషయం తెలుసుకున్న మంత్రి దామోదరం అక్కడ కాసేపు ఆగారు. ఈమేరకు పలువురు కాంగ్రేస్ పార్టీ నాయకులు మంత్రికి శాలువాలు కప్పి స్వాగతించారు. మంత్రిని కలిసిన వారిలో

18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కుకు అర్హులు

ఆమనగల్లు, జనవరి20, ప్రభాతవార్త: భారత రాజ్యాంగం ప్రకారం 18ఏళ్ళు నిం డిన ప్రతిఒక్కరూ కొత్తగా ఓటుహక్కు కొరకు దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రేస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు వస్పుల శ్రీశైలం కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వ జ్రా యుధంలాంటిదని, ఓటుహక్కుపై సమాజంలో మరింత అవగాహన కల్పిం చవలసిన బాధ్యత ప్రభుత్వం, స్వచ్ఛంధ సంస్థలపై ఉందని ఆయన తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వస్పుల శ్రీశైలం ఆధ్వ ర్యంలో 183వ బూత్ కమిటీ ఆధ్వర్యంలో 18ఏళ్ళు నిండిన వారికి శనివారం ఓటుహక్కు దరఖా స్తులను చేయించారు. ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బీఎల్ఓ స్వప్న పర్యవేక్షణలో పలువురికి కొత్తగా దరఖాస్తు చేయించారు. అర్హులందరూ ఓటుహక్కును పొంది ప్రజాస్వా మ్య విలువలను కాపాడాలని శ్రీశైలం కోరారు.

బడీడు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలి

షాబాద్, జనవరి 20, ప్రభాతవార్త : బడీడు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలని ఎస్సై రాజేందర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పారిశ్రామిక వాడ కుందన్ టెక్స్‌టైల్స్ కంపెనీ ఇతర రాష్ట్రాల కూలీల పిల్లలు 17మందిని చందన్‌వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నిరక్షరాస్యత నిర్మూలన, విద్యాభివృద్ధి జరగాలంటే పిల్ల లను బడిలో చేర్పిస్తేనే వారికి మంచి భవిష్యత్తును చూపిన వారమవుతామన్నారు. బడీడు పిల్లలందరిని బడిలో చేర్పించి, భావి పౌరులుగా తీర్చిదిద్దలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులందరిని పాఠశాలకు పంపే బాధ్యత తల్లిదండ్రులపైన ఉందన్నారు. విద్యార్థులు చదువుకోవడంతో ఆర్థికంగా ఎదుగుతారని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు యువకులు, గ్రామస్థులు నడుంబిగించాలన్నారు. దేశ భవిష్యత్తు, సమాజ భవిష్యత్తు విద్యార్థుల చేతిలో ఉంటుందని, సమాజంలో చదువు ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు చదువుకోవాలని సూచించారు. డీసీపీయూ సంజీవ, విద్యాశాఖ సీఆర్పీ యాదయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాహేలీల ఉన్నారు.

అక్రమ రేషన్‌బియ్యం పట్టివేత

దౌల్తాబాద్,జనవరి 20,ప్రభాతవార్త: వికరాబాద్ జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్,కొడంగల్ దౌల్తాబాద్ పోలీ సులు కలిసి దౌల్తాబాద్ మండలంలో ని అంత్వార్ గ్రామంలో 38 క్వింటాల్లు, గుండాల్ గ్రామంలో 12 క్వింటాల్లు, కొడం గల్ మండలంలోని కస్తూర్‌పల్లి గ్రామ శివారులో ప్రభుత్వ రేషన్ బియ్యం అక్ర మంగా నిల్వ ఉన్నాయని పక్క సమాచారంతో దాడులు నిర్వ హించగా మూడు చోట్ల సుమారు 108 క్వింటాల్ల అక్రమ రేషన్‌బియ్యం స్వాధీనం చేసు కొని సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ గణపతి సమక్షంలో పంచనామ నిర్వహించి కొడంగల్, దౌల్తాబాద్ పోలీస్‌స్టేషన్‌లలో కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

స్కిల్ అకాడమీ యువతకు ఆశాజ్యోతిగా నిలుస్తుంది

శామిర్‌పేట జనవరి20,ప్రభాతవార్త : ఎల్‌జీ తన యూత్ స్కిల్ ప్రోగ్రామ్‌ను సిఎస్ఆర్ కింద యువత సాధికారతకు మార్గం సుగమం చేస్తుంది.రెండు కొత్త ఎల్‌జీ హూప్ టెక్నికల్ స్కిల్ అకాడమీలను ప్రారంభించింది.దేశం జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ యొక్క చెప్పకోదగ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ప్రాజెక్టు అయిన ఎల్‌జీ హూప్ టెక్నికల్ స్కిల్ అకాడమీ మన యువతకు ఆశాజ్యోతిగా నిలుస్తుందని వెల్లడించింది.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

చిన్నచింతకుంట గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

నర్సాపూర్,జనవరి 20.ప్రభాతవార్త: నర్సాపూర్ మండలం తోపాటు గిరిజన,తండాల్లో ని బాధిత కుటుంబాలను శనివారం ఎమ్మెల్యే సునీతారెడ్డి పరామర్శించారు. ఈ మేరకు నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట గ్రామానికి చెందిన గమనగారి వెంకటస్వామి గౌడ్ అనారొగ్యంతో మృతి చెందగా ఆయన కుటంబాన్ని మరియు ఇబ్రాహీంబాద్ దుర్గ్యా తండాకు చెందిన తండా నాయకులు దుర్గానాయక్ మృతి చెందినందున ఆయన కుటంబాన్ని అదేవిదంగా సాక్షి నర్సాపూర్ డివిజన్ ఇంచార్జీ, సీనియర్ విలేకరి జి.బిక్షపతి తల్లి మృతి చెందగా వారి కుటంబాన్ని ఎమ్మెల్యే సునీతారెడ్డి బాధిత కుటంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులను ఓదార్చి వారి కుటంభ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.ఈ మేరకు వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వ తరపున ఆదుకునేందుకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే సునీతారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపిపి ఉపాధ్యక్షులు వెంకట నర్సింగరావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ నహి మొద్దీన్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్ నాయకులు సత్యం గౌడ్,చిన్నచింతకుంట గ్రామ సర్పంచ్ బుర్ర సురేశ్‌గౌడ్,రాకేశ్‌గౌడ్,రాములు, విఠల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గీతం యూనివర్సిటీని సందర్శించిన కలెక్టర్

గీతం యూనివర్సిటీని సందర్శిస్తున్న కలెక్టర్

పటాన్‌చెరు,జనవరి 20,ప్రభాతవార్త: రానున్న పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం (7) సెగ్మెంట్లకు అవసరమైన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లను శనివారం పటాన్‌చెరు మండలం రుద్రారంలోని గీతం యూనివర్సిటీలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ రూపేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్, మధూరి, డీఆర్‌డీవో నగేష్, డీఎసీ, డీప్యూటీ కలెక్టర్ మహిపాల్‌రెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్, అందోల్ రెవిన్యూ డివిజనల్ అధికారులు, పటాన్‌చెరు తహసీల్ధార్ ఆర్‌అండ్‌బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో బేటీ పడావో బేటీ బచావో

సంగారెడ్డిలో ప్రభుత్వ పాఠశాలలో బేటీ బచావో బేటి పడావోను నిర్వహిస్తున్న దృశ్యం

సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 20, ప్రభాతవార్త: జాతీయ బాలిక దినోత్సవాన్ని పురష్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా మమిళా సాధికారితక కేంద్రంలో ఆధ్వర్యంలో బీటే బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలు, లింగ వివక్షత, లింగ సమానత్వం గురించి చట్టాలు, హెల్ప్‌లైన్ నంబర్లను వివరించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి మాట్లాడుతూ బాలికల విద్యా రక్షణ ప్రాముఖ్యతను వివరించారు. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాలతో కలిగే ప్రయోజనాలపై వివరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో మొక్కల నాటడం నిర్వహించారు. కార్యక్రమంలో ఫసల్వాది సర్పంచ్ నిర్మలాదేవి, కలబ్‌గూర్ సర్పంచ్ ఆశం అలీ, పంచాయితీ కార్యదర్శులు, గ్రామస్థులు, ప్రభుత్వ పాఠశాల బాధ్యులు షహనాజ్ ఫాతిమా, ఫసల్వాది ప్రధానోపాధ్యాయులు సయ్యద్ వహీద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

వినూత్న పరిష్కారాలను కనుగోనడమే లక్ష్యం

శామిర్‌పేట జనవరి20,ప్రభాతవార్త : రాబోయే 75వ గణతంత్ర దినోత్సవానికి జెండాను ఎగురవేయడానికి 63 సంవత్సరాల కంప్రెస్ట్ ఎయిర్ ఎక్సలెన్స్‌ను ఈఎల్‌జిఐ ఉపయోగించనుందని ఈఎల్‌జిఐ ఎక్విప్మెంట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జైరామ్ వరదరాజ్ పేర్కొన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ...క్లిష్టమైన సవాళ్లకు వినూత్న పరిష్కారాలను కనుగోనడంతో ఈఎలిఐ నిబద్ధతతో ముందుకు సాగుతుందన్నారు. తమ ఇంజనీరింగ్ ఉత్పత్తులు ప్రాథమికంగా సాంకేతికతలో పాతుకుపోయాయన్నారు.

బిజెపి జిల్లా అధ్యక్షుడిని కలిసిన మండల నేతలు

బిజెపి జిల్లా అధ్యక్షునితో వర్గల్ మండల నేతలు

వర్గల్, జనవరి 20 (ప్రభాతవార్త): భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన గంగాడి మోహన్‌రెడ్డిని శనివారం వర్గల్ మండల బిజెపి, బిజెవైఎం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో బిజెపి యువమోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు మఠం మహిపాల్‌యాదవ్, బిజెవైఎం మండల ఉపాధ్యక్షుడు ఎల్కంటి మధుసూదన్‌రెడ్డి, బిజెపి గౌరారం బూత్ అధ్యక్షుడు పూదరి ప్రశాంత్‌గౌడ్, నాయకులు మంకి యాదగిరి, రాజపేట రాముగౌడ్ తదితరులు ఉన్నారు.

సర్పంచ్ రమేష్ అందరికి తలలో నాలుక లాంటి వాడు

-ఎంపిటీసీ చింతల సాయిబాబా

కొండపాక, జనవరి 20, ప్రభాతవార్త కొండపాక మండల పరిధిలోని వెలికట్ట గ్రామ పంచాయతీ చిట్టచివరి జనరల్ బాడీ సమావేశం శనివారం నిర్వహించారు. సర్పంచ్ అమ్ముల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా డిపిఒ దేవకి దేవి హజరైనారు. సమావేశానికి ఎంపిడిఒ రామ్‌రెడ్డి, ఎంపిటిసి చింతల సాయిబాబా, వార్డు సభ్యులు, కో అప్షన్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపిటీసీ మాట్లాడుతూ సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. సర్పంచ్ పదవి బాధ్యతలు చేపట్టి 5 సంవత్సరాలు గడిచి పోతుందని, ఆయన పదవి కిలంలో గ్రామస్తులందరికి తలలో నాలుకల ఉన్నడని ప్రసంశించారు. సర్పంచ్‌లందరికి ఇది చిట్ట చివరి సమావేశం అన్నారు. ఆయన ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు

ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

2024 క్యాలెండర్‌ను అవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

కొండపాక, జనవరి 20, ప్రభాతవార్త కుపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిటిఎఫ్ జిల్లా నాయకుడు బాకీ చంద్రభాను డిమాండ్ చేశారు. శనివారం దుద్దెడ ఉన్నత పాఠశాలలో 2024 క్యాలెండర్‌ను హెచ్ఎం లక్ష్మి, ఉపాధ్యాయులతో కలిసి అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిస్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర నాయకులతో మాట్లాడి పరిష్కరించాలన్నారు. డిటిఎఫ్ ఉపాధ్యాయులు సమస్యలతో పాటు సామాజిక సమస్యల పరిష్కరానికి కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రజిని, యాదగిరి, కిరణ్‌మై, ఏసుమని, భారతి, ఉమరాణి, లక్ష్మిణ్, రాధాకృష్ణ, హైమవతి, శ్రీదేవి, రజిని, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు గురుకుల విద్యార్థుల ఎంపిక

రాష్ట్ర స్థాయి పోటీల్లో రజత పతకం

నర్సాపూర్,జనవరి 20.ప్రభాతవార్త: నిజామాబాద్ ఆర్మూర్ లో ఈనెల 16 నుండి 19 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పెడరేషన్ లో సాఫ్ట్‌బాల్ అండర్ 14 పోటీలలో మెదక్ జిల్లా బాలుర జట్టు రజత పతకం సాధించింది. మెదక్ జిల్లా జట్టు లో నర్సాపూర్ గిరిజనసంక్షేమ గురుకుల పాఠశాల సాఫ్ట్ బాల్‌అకాడమీకి చెందిన 10 మంది బాలురు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి జిల్లా జట్టు రజత పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించారని ప్రిన్సిపాల్ బిక్షమయ్య తెలిపారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సంతోష్, రాహుల్ లు ఫిబ్

దావోస్ పర్యటనతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టిన సిఎం

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పూజల గోపికృష్ణ

విలేకరలతో మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేట రూరల్, జనవరి 20, ప్రభాతవార్త : దావోస్ పర్యటనతో ప్రజల నమ్మకాన్ని సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి నిలబెట్టారని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పూజల గోపికృష్ణ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో అయన విలేకరులతో మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన విజయవంతం చేసి మూడు రోజుల్లో రెండు వందల సంస్థలతో సంప్రదింపులు విజయవంతం చేసిన ఘనత సిఎంకే దక్కుతుందన్నారు. రూ.40.232 కోట్ల పెట్టుబడుల ఒప్పందంతో తెలంగాణ రాష్ట్రం కొత్త రికార్డు నెలకొల్పిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టుబడులు తేవడంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం రెండింతలు ఎక్కువ తెచ్చిందన్నారు. అదాని గ్రూప్స్, టిఎస్‌డబ్ల్యు నెట్ వర్క్, టాటా టెక్నాలజీ, సర్జికల్ ఇన్స్రూమెన్ట్, గ్రూప్ హోల్డ్స్, గొడి ఎనర్జీ, ఇన్నోవేర లాంటి చాల కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగితీరుతుందన్నారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు వాహబ్, మున్నా, అజ్మత్, ఇమ్రాన్, బబ్బు, శ్రీనివాస్, వంశీ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణి

సదాశివపేట, జనవరి 20, ప్రభాతవార్త: పట్టణంలో చలి తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న పేదలకు టిఎస్ సిపియస్ఈయు రాష్ట్ర ఉపాధ్యక్షులు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు పోల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల 1993-94 విద్యా సంవత్సరంలో విద్యను ఆర్జించిన పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో చలితో అవస్థలు పడుతున్న పేదలకు దుప్పట్లు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాండురంగారెడ్డి, ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని కృషి చేయాలి

జోగిపేట మైనార్టీ బాయ్స్ హాస్టల్‌ను తనిఖీ చేస్తున్న జోగిపేట మున్సిఫ్‌కోర్టు మెజిస్ట్రేట్ ధనలక్ష్మి

జోగిపేట, జనవరి20, ప్రభాతవార్త: విదార్థులు లక్ష్యం నిర్దేశించుకుని అందుకు తగినవిధంగా కృషి చేయాలని జోగిపేట మున్సిఫ్‌కోర్టు మెజిస్ట్రేట్ ధనలక్ష్మి అన్నారు. శనివారం జోగిపేట మైనార్టీ బాలుర వసతిగృహాన్ని ఆమె తనిఖీ చేశారు. అందులో కిచెన్, డైనింగ్‌హాల్, విద్యార్థులకు అందుతున్న వసతులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే బాగా కష్టపడాలని సూచించారు. అలాగే చట్టాలపైకూడా అవగాహన పెంచుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శోభారాణి పాల్గొన్నారు.

ఓటరు నమోదును పరిశీలించిన తహసీల్దార్

కొత్తపల్లిలో ఎలక్షన్ కమీషన్ పాంప్లెంట్లను విడుదల చేస్తున్న దృశ్యం

రాయపోల్, జనవరి20 ప్రభాతవార్త రాయపోల్ మండలంలో జరుగుతున్న ఓటరు నమోదు స్పెషల్ క్యాంపెయిన్ కేంద్రాలను శనివారం తహసీల్దార్ దివ్య, ఎంపీడీవో మునయ్య పరిశీలించారు. బీఎల్ఓలకు అవసరమైన సూచనలు చేశారు. ఎలక్షన్ కమిషన్‌కు సంబంధించిన పాంప్లెంట్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. అర్హులందరూ విధిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. అదివారం కూడా స్పెషల్ క్యాంపెయిన్ కొనసాగుతుందని అన్నారు. పౌరులు ఒకే ప్రాంతంలో ఓటు హక్కును కలిగి ఉండాలని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

-బిజెపి మండల అధ్యక్షుడు రమేష్‌గుప్త

మర్కుక్, జనవరి 20 (ప్రభాతవార్త): నిరుపేదల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బిజెపి మర్కుక్ మండల అధ్యక్షుడు తడుపునూరి రమేష్‌గుప్త అన్నారు. భారత వికసిత సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మర్కుక్ మండలకేంద్రంలో ఎపిజివిబి బ్యాంక్ మేనేజర్ నర్సింలు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌గుప్త మాట్లాడుతూ పేదల కోసం కేంద్ర ప్రభుత్వం జన్‌ధన్ యోజన, ముద్ర లోన్‌లు, కిసాన్ సమ్మాన్ యోజన, ఆరోగ్య బీమా, జీవన్ జ్యోతి, సుకన్య సమృద్ధి యోజన తదితర పథకాలను అమలు చేస్తుందన్నారు. ఇట్టి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భాస్కర్, ఏఓ నాగేందర్‌రెడ్డి, బ్యాంక్ మిత్ర బి.మహేశ్వరి, బిజెపి నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, అంజిరెడ్డి, రమేష్, కార్యదర్శి మౌన తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్‌లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న బిజెపి మండల అధ్యక్షుడు రమేష్‌గుప్త

నిరుపేద ఇంటి కంపౌడ్ వాల్ నిర్మాణం కూల్చి వేయడం సరికాదు

-సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు

సిద్దిపేట రూరల్, జనవరి 20, ప్రభాతవార్త : అడిగినంత లంచం ఇవ్వకపోవడంతో ఓ కౌన్సిలర్ భర్త మున్సిపల్ అధికారులతో కలిసి నిరుపేద కుటుంబానికి చెందిన ఇంటి కంపౌడ్ వాల్‌ను కూల్చివేయించారని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అరోపించారు. మెదక్ రోడ్డులోని ఓ వార్డులో నిరుపేద ఇంటి కంపౌడ్ వాల్ నిర్మించుకుంటుండగా కౌన్సిలర్ భర్త వచ్చి డబ్బుల్ డిమాండ్ చేయడంతో అడిగినంత ఇవ్వకుండా తక్కువగా ఇవ్వడంతో మున్సిపల్ అధికారులతో కుమ్మక్కై కంపౌడ్ వాల్ నిర్మాణ గోడను పూర్తిగా కూల్చివేయించారని తెలిపారు. ప్రజలకు మంచి చేయాల్సిన కౌన్సిలర్ భర్త డబ్బులకు అశపడి మున్సిపల్ అధికారులతో కలిసి నిరుపేద ఇంటి కంపౌడ్ వాల్‌ను కూల్చివేయించడం సరికాదన్నారు. పట్టణంలో ఎంతో మంది నిబంధనలకు విరుద్ధంగా పెద్ద బంగ్లాలు, కంపౌడ్ వాళ్లు, సెల్లర్లు నిర్మిస్తున్న పట్టించుకోకుండా నిరుపేద కుటుంబానికి చెందిన వారు ఇంటి చుట్టూ కంపౌడ్ వాల్ నిర్మించుకుంటే కూల్చి వేయడం ఏమిటని ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులకు, పాలకవర్గానికి దమ్ము, ధైర్యం ఉంటే పట్టణంలో అనుమతులు లేకుండా అక్రమంగా అంతస్తులు నిర్మిస్తున్న వారి భవనాలను కూల్చి వేయాలన్నారు. సిద్దిపేట పట్టణంలో బిఆర్ఎస్ నాయకుల గుండాగిరి, దాదాగిరిలు మానుకోవాలన్నారు. అయన వెంట గయాజుద్దీన్, నజ్జు తదితరులు పాల్గొన్నారు.

బాధితులతో కలిసి విలేకరులతో మాట్లాడుతున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు

నిబంధనలకు విరుద్ధంగా నిర్మించడంతో కూల్చి వేశాం

ఇంటి నిర్మాణం కోసం అనుమతి తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా కంపౌడ్ వాల్ రోడ్డుపైకి నిర్మించడంతోనే కూల్చి వేసినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. కంపౌడ్ వాల్ నిర్మాణం పూర్తిగా రోడ్డుపై నిర్మించడం జరుగుతుందని స్థానికులు ఫిర్యాదు చేశారని తెలిపారు. రోడ్డుపై కంపౌడ్ వాల్ నిర్మాణం చేపట్టొద్దని ఇంటి యజమానికి నోటిసులు సైతం జారీ చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ అధికారులు ఇచ్చిన నోటిస్‌ను పట్టించుకోకుండా అక్రమంగా రోడ్డుపైకి కంపౌడు వాల్ నిర్మించడంతో తొలిగించడం జరిగిందన్నారు.

చిన్నతనంలో వివాహాలు చేయవద్దు : ఆర్డీఓ బన్సిలాల్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఆర్డీఓ బన్సిలాల్

వర్గల్, జనవరి 20 (ప్రభాతవార్త): చిన్నతనంలో పిల్లలకు వివాహాలు చేయవద్దని గజ్వేల్ ఆర్డీఓ బన్సిలాల్ పేర్కొన్నారు. వర్గల్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయుల, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీఓ బన్సిలాల్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యంలోనే వివాహాలు చేసుకోకుండా చదువుపై శ్రద్ధ చూపాలని అన్నారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండే వరకు వివాహం చేయకూడదని అలా చేస్తే తల్లిదండ్రులు కూడా శిక్షకు అర్హులు అని అన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియెట్‌లోనే విద్యార్థులకు మార్పు దశ కలుగుతుందని దాని తర్వాత ఓటు హక్కు దారులుగా అవుతారని ఓటు హక్కుల గురించి అవగాహన కల్పించారు. ఈ రెండు నెలల పాటు మంచిగా చదువుకొని మంచి ర్యాంక్ సాధించాలని విద్యార్థులకు సూచించారుకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లుగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వంటిమామిడిలో వ్యాపారస్తుల ఆందోళన

ములుగు, జనవరి 20 (ప్రభాతవార్త): మార్వాడీ వ్యాపారులతో తాము జీవనోపాధి కోల్పోతున్నామని ములుగు మండలం వంటిమామిడిలో స్థానిక వ్యాపారులు శనివారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని రాజీవ్‌రహదారిపై ఉన్న వంటిమామిడిలో స్థానికులు సుమారు 170 మంది పలు రకాల దుకాణాలను ఏర్పాటు చేసుకొని క్రయవిక్రయాలు చేస్తూ జీవనం గడుపుతున్నారని, గడిచిన నాలుగేళ్ళ వ్యవధిలో సుమారు 25 మంది మార్వాడీలు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి వంటిమామిడిలో వ్యాపారాలు చేస్తున్నారని తెలిపారు. దీనివల్ల స్థానికంగా తాము నష్టపోతున్నామని చైతన్య వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు జహంగీర్, ఉపాధ్యక్షుడు సంపత్, ప్రధాన కార్యదర్శి యాదగిరి, నాయకులు సత్యనారాయణ, సాయిల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ధర్నా చేస్తున్న స్థానిక వ్యాపారులతో సర్పంచ్ హంస, విడిసి చైర్మన్ మహేష్‌యాదవ్, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, గ్రామస్తులు కలిసి చర్చలు జరిపారు. వంటిమామిడిలో వ్యాపారాలు చేస్తున్న మార్వాడీలను అక్కడికి పిలిపించారు. ప్రస్తుతం ఉన్న వారందరూ తమకు సంబంధించిన వ్యాపారాలు చేసుకోవాలని, కొత్తవారిని ఇక్కడికి మళ్ళీ పిలిపించవద్దని వారికి గ్రామస్తులు, స్థానిక వ్యాపారులు తెలియజేశారు. అందుకు మార్వాడీలు ఒప్పుకున్నారు. ఇకనుంచి అందరం కలిసిమెలిసి ఉందామని, ఎవరి వ్యాపారాలు వారు చేసుకోవాలని గ్రామస్తులు నిర్ణయించారు.

వంటిమామిడిలో ఆందోళన చేస్తున్న వ్యాపారులు

గురుకులాల భద్రత మన బాధ్యత

-సామాజిక సమస్యలపై పోరాటం చేస్తాం

-టిజిపిఎ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్

ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతున్న టిజిపిఎ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : గురుకులాల భద్రత మన బాధ్యత..సామాజిక సమస్యలపై పోరాటం చేస్తామని తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్(టిజిపిఎ) రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గురుకులాల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్య, అరోగ్యం, మౌలిక వసతులు, నూతన భవనాల నిర్మాణం కోసం ముందడుగు వేస్తూ వస్తున్న టిజిపిఎ సంఘం బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. గురుకులాల్లో చదివే విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు తమవంతు కృషి చేస్తామన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జనరల్ గురుకులాల పేరెంట్స్ కలిసి కట్టుగా పని చేయాలన్నారు.

జిల్లా నూతన కమిటీ : టిజిపిఎ సిద్దిపేట జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బండి తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా గడ్డం ప్రేమ్‌రాజ్, గౌరవాధ్యక్షులుగా గాజుల నందయ్య, ఉపాధ్యక్షులుగా బచ్చలి నర్సింహులు, జ్యోతి అంజనేయులు, వెల్దండి పరశయ్య, కోశాధికారిగా అంబటి మహేష్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా గొంద్ర మల్లేశం, రొడ్డ ఐలయ్యలను ఎన్నుకున్నారు. తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్ అధ్యక్షతన జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించారు. నూతనంగా ఎన్నికైనా కమిటీని రాష్ట్ర నాయకులు అభినందించారు. కార్యక్రమంలో టిజిపిఎ నాయకులు గుడిసె పవన్‌కుమార్, డిఎస్.నందం, కొండ్ర లావణ్య, కొండి సత్యం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మోర్గిలో సీతారాముల విగ్రహాల శోభాయాత్ర

మోర్గిలో విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు

నాగల్‌గిద్ద, జనవరి 20, ప్రభాతవార్త: మండల పరిధిలోని మోర్గి గ్రామంలో శనివారం శ్రీ సీతారాముల, వాల్మీకి, పాండురంగ స్వావి విగ్రహాల శోభాయాత్ర కనుల విందుగా కొనసాగింది. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం నుంచి రామ్ మందిరం వరకు భక్తులు భజనలు చేస్తూ, రామ నామాన్ని జపిస్తూ ఊరేగింపును నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళా భక్తులు నిండు కళశాలను తలపై ఎత్తుకుని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కోలాటాలు ఆడుతుండగా ఊరేగింపు కొనసాగింది. ఈ నెల 22న విగ్రహాల ప్రతిష్టాపన ఉంటుందని, ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు (అన్నదానం) ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు శంకరయ్యస్వామి, నాయకులు నందు పాటిల్, సునీల్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అంగడికిష్టాపూర్ పాఠశాలకు విద్యార్థి తండ్రి సహకారం

పాఠశాలకు ఫ్యాన్‌లు, విద్యార్థులకు నోటుబుక్స్ అందజేస్తున్న సురేష్

మర్కుక్, జనవరి 20 (ప్రభాతవార్త): మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న చేబర్తి గ్రామానికి చెందిన విద్యుత్ జూనియర్ లైన్‌మెన్ నీరడి సురేష్ విద్యార్థుల అవసరాలను గుర్తించి రూ.10వేల విలువైన మూడు సీలింగ్ ఫ్యాన్‌లు, విద్యార్థులకు నోటుబుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా నీరడి స్వామి మాట్లాడుతూ తన కూతురు నీరడి వర్షిణి ఈ పాఠశాలలో 5వ తరగతి చదువుతుందని, తన కూతురు సాధిస్తున్న విద్యాప్రమాణాలు, ప్రగతిని తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేస్తూ తనవంతుగా పాఠశాలకు సహాయం అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓంకార్ రాధాకృష్ణ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని తండ్రి సురేష్ సహాయం అందించడం చాలా గొప్ప విషయమని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఏర్ల బాలరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, హారిక, చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చౌటకూరులో వికసిత్ భారత్

-ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు

చౌటకూరు, జనవరి 20, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చౌటకూరులో శనివారం వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ప్రజలకు వైద్యులు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన ఆరికి ఉచితంగా మందులను సరఫరా చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. డిజిటల్ అవగాహన కార్యక్రమంలో 17 శాఖల అధికారులు పాల్గొని తమ శాఖ ద్వార అమలు చేస్తున్న పథకాలపై వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య, పంచాయితీ కార్యదర్శి సందీప్ గౌడ్, అంగన్‌వాడి టీచర్లు, కార్యకర్తలు, డ్వాక్రా సంఘాల మహిళలు, సీఏలు, ఆశా వర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జాతర ఉత్సవాలకు రావాలని ఆవులరాజిరెడ్డికి ఆహ్వానం

శివ్వంపేట, జనవరి 20. ప్రభాతవార్త: తెలంగాణా ప్రాంతంలోనే ప్రసిద్ద పుణ్య క్షేత్రమైన మెదకన జిల్లా శివ్వంపేట మండలం సికింద్లాపూర్‌లో వెలిసిన శ్రీ లక్ష్మి నర్సింహ్మ స్వామి జాతర ఉత్సవాలు మూగు నెలల పాటు జరుగనున్నాయి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులైన ప్రతి ఒక్కరికి ఆహ్వాన పత్రికలను దేవ స్థాన పాలక మండలి అందజేస్తున్న విషయం తెల్సిందే. అందు లో బాగంగానే శనివారం నాడు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డికి, శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్‌గుప్తకు ఆహ్వాన పత్రికను అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఆవుల రాజిరెడ్డి, స్రవంతి నవీన్‌గుప్తలు తప్పకుండా ఉత్సవాలకు హాజరవుతామని వారు తెలిపా రు. దేవస్థానం ఉత్సవాలకు తమ పూర్తి సహకారం అందిస్తామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఉప్పల శశిధర్‌గుప్త, ప్రధాన అర్చకులు ధనుంజయ శర్మ, జూనియర్ అసిస్టెంట్ నరిసంహ్మారెడ్డి ఉన్నారు.

బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

-ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ

బాలికలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

హుస్నాబాద్, జనవరి20, ప్రభాతవార్త బాలికలు బాల్య వివాహాలు, తమకు ఉన్న చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ అన్నారు. శనివారం పట్టణంలోని ఆదర్శ(మోడల్‌స్కూల్)లో జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని వారికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాలికలకు బాల్య వివాహాలు, అత్యాచారాలతో పాటు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భరోసా కేంద్రం నుండి సపోర్టు సర్సన్ హారికరెడ్డి, లీగల్ సపోర్టు ఆఫీసర్ సౌమ్య, ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ సొసైటీ నుండి డిఎంసి వాసవి, స్పెషలిస్ట్ ఫైనాన్షియల్ నాగరాజు, సఖి నుండి మమత, భూమిక కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, ఇతర ఫౌండేషన్ల నుండి శేశమ్మ, స్వరూపలు హాజరై వారికి ఉన్న హక్కులు, చట్టాల గురించి అవగాహన కల్పించారు.

మ్యాక్స్‌వెల్ సొసైటీ కాలనీలో ఉచిత వైద్య శిబిరం

రామచంద్రాపురం, జనవరి 20, ప్రభాతవార్త: భారతీ నగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్స్ సొసైటీ కాలనీలోని సొసైటీ కార్యాలయంలో కాస్మిక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆక్యుపంక్చర్ ఆండ్ న్యాచురోపతి విద్యా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి, విద్యా సంస్థల నిపుణులు మాట్లాడుతూ అలసట, ఒత్తిడి, నిద్రలేమి, కీళ్ల నొప్పులు, వెన్ను నొప్పి, తలనొప్పి లాంటి అనేక అనారోగ్యాల నుంచి ఉపశమనం పొందేందుకు శిబిరం ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. కార్యక్రమంలో విద్యా సంస్థల నిపుణులు మంజుల, సత్య, స్పందన, బిందు, రామచంద్రం, రవీంద్ర, దుర్గ భాయ్, మహిళా అధ్యక్షురాలు కల్యాణి, కార్యదర్శి అరుణ, ప్రసన్న, అనురాధ, స్వరూప, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

లక్ష్మాపూర్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో

రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 20, ప్రభాతవార్త ఃరామాయంపేట మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ శనివారం నాడు పరిశీలించారు. మండల పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామంలోని 65, 66 పోలింగ్ స్టేషన్‌లలో జరుగుతున్న స్పెషల్ క్యాంపెయిన్ డే ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట తహశీల్దార్ రజిని, పలువురు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి...

స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్‌రావు

పాఠశాలలో సూచనలు చేస్తున్న స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు

రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 20, ప్రభాతవార్త ఃరానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు సూచించారు. శనివారం నాడు రామాయంపేట మండల పరిధిలోని ఝాన్సీ లింగాపూర్ గ్రామంలోని ఉన్న పాఠశాలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణ, టైం టేబుల్ రికార్డులు, పదో తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు చేస్తున్న బోధనపై ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. ఝాన్సీ లింగాపూర్ లో ఉపాధ్యాయులు చేస్తున్న బోధనపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులచే చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామ సుందరాచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితుడికి ఎల్‌వోసి అందజేసిన ఎమ్మెల్యే

నర్సాపూర్‌నకు చెందిన బాధితుడు మహ్మద్ రపియోద్దీన్‌కు ఎల్‌వోసి లెటర్ ను అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్, జనవరి 20. ప్రభాతవార్త: నర్సాపూర్‌పట్టణంలోని జగన్నాథరావు కాలనీకి చెందిన మహ్మద్ రఫియోద్దీన్ అత్యవసరంగా చికిత్స అవసరం కాగా ఎమ్మెల్యే సునీతారెడ్డి అత్యవసర చికిత్స నిమిత్తం బాధితుడు మహ్మద్ రఫియోద్దీన్ కు లక్ష రూపాయిల ఎల్‌వోసి లెటర్ ను ఆమె చేతుల మీదుగా అందజేశారు. ఈ మేరకు మహ్మద్ రఫియెద్దీన్ అనారోగ్యం కారణంగా అత్యవసరంగా చికిత్స చేయించుకోవడానికి గాను సహాయం అందించాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి వినతి చేయగా స్పందించిన ఎమ్మెల్యే సునీతారెడ్డి హైద్రాబాద్ లోని ఆమె నివాసంలో బాధి తుడు మహ్మద్ రపియెద్దీన్ కు లక్ష రూపాయిల ఎల్ఓసి ని అందజేయడం జరిగింది. ఈసందర్భంగా బాధితుడు ఎమ్మెల్యే సునీతారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

నత్నాయపల్లిలో శ్రీ మల్లికార్జునస్వామి జాతర

నర్సాపూర్, జనవరి 20. ప్రభాతవార్త: మండల పరిదిలోని నత్నాయపల్లి గ్రామంలో ఈనెల 20 నుండ 23 వరకు శ్రీమల్లికారున స్వామి జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు జాజాల దుర్గయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు కథానాయకులు గొల్ల మల్లేష్‌యాదవ్, లక్ష్మయ్య ల అధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. ఈమేరకు ఈ జారతర ఉతక్సవాల్లో బాగంగా ఈ నెల 20 గంగకు వెళ్ళుట, 21 న శ్రీ మల్లికార్జునస్వామి కళ్యాణం, అగ్నిగుండాలు, బోనాలు, 22 న శ్రీమల్లికార్జునస్వామి నాగవెళ్లి, 23 న శ్రీ రేణుకా ఎల్లమ్మ బోనాలు తీయుట వంటి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈమేరకు గ్రామంతో ప

వైద్య సేవల్లో ముందుండాలి : జిల్లా అధికారి హుస్సేన్

108 అంబులెన్స్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న అధికారులు

నారాయణఖేడ్, జనవరి 20 ప్రభాతవార్త:
రాష్ట్ర వ్యాప్తంగా నడుస్తున్న 108 అంబులెన్సు సిబ్బంది అధికారులు ఆపదలో ఉన్న వారు 108కి ఫోన్ చేస్తే రోగులకు ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఆలస్యం కాకుండా సిద్ధంగా ఉండాలని ఉమ్మడి మెదక్ జిల్లా అధికారులు హుస్సేన్, ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్‌లు అన్నారు. శనివారం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని 108 అంబులెన్స్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర సమయంలో రోగికి ఏ విధంగా వైద్యం అందించాలో క్షణంగా వివరించారు. రోగులు భయకుండా వారికి మనోధైర్యాన్ని ఇచ్చి వైద్యం అందించాలని అన్నారు. అంబులెన్స్‌కు సంబంధించిన పరికరాలు ఏ విధంగా ఉన్నాయో రోగికి సంబంధించిన మందు గోలీలు తదితర వాటిపై సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సేవలు అందించేందుకు 108 సిబ్బంది ముందుండి సేవలు అందించాలని అన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామం నుంచి ఫోన్ వచ్చిన నిర్లక్ష్యం చేయకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది ఈఎంటీ గురప్ప, ఫైలట్ జగన్నాథం తదితరులు ఉన్నారు.

మల్చింగ్‌తో రైతులకు పలు ప్రయోజనాలు

-ఉద్యానవన శాఖ అధికారిణి శైలజ

మల్చింగ్‌పై అవగాహన కల్పిస్తున్న ఉద్యానవన అధికారిణి శైలజ

కంది, జనవరి 20, ప్రభాతవార్త:
ఉద్యానవన శాఖ ద్వార రైతులు సాగు చేస్తున్న కూరగాయలు, పండ్లు పూల సాగు చేస్తున్న రైతులకు మల్చింగ్ వేసుకునేందుకు 50 శాతం సబ్సిడీపై రైతులకు చేయుత అందిస్తోందని ఉద్యానవన శాఖ సంగారెడ్డి డివిజనల్ అధికారిణి శైలజ పేర్కొన్నారు. శనివారం శైలజ సంగారెడ్డి, కొండాపూర్, హత్నూర, కంది మండలాల్లో పర్యటించి రైతులకు మల్చింగ్ వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. మల్చింగ్‌తో రైతులకు భూమిలోని నీరు ఆదా అవుతుందని, సాగు నీరు వృధా కాదని, మొక్కలకు ఎక్కువగా నీరు అందుతుందని, కలుపు మొక్కలు నివారించడుతుందని, ఫలితంగా పంట ఆరోగ్యంగా ఎదిగి అధిక దిగుబడి వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో రైతులు పాల్గొన్నారు.

మనస్సును నియంత్రణతో బంగారు భవిష్యత్తు

-ఐఐటి ప్రొఫెసర్ గజేంద్రనాథ్ చౌదరి

ఉజ్వల జూనియర్ కళాశాలలో విద్యార్థుల సెమినార్‌లో మాట్లాడుతున్న ఐఐటి ప్రొఫెసర్ గజేంద్రనాథ్

సదాశివపేట, జనవరి 20, ప్రభాతవార్త:
ప్రజలు తమ మనస్సును నియంత్రణలో ఉంచుకుంటే వారి భవిష్యత్తు బంగారు బాటలో పయనించడం తథ్యమని హైద్రాబాద్ ఐఐటి ప్రొఫెసర్ డాక్టర్ గజేంద్రనాథ్ చౌదరి అన్నారు. శనివారం పట్టణంలోని ఉజ్వల్ కళాశాల జూనియర్ కళాశాలలో పీజ్ ఆఫ్ మైండ్, గోల్ సెట్టింగ్ అంశంపై విద్యార్థులతో సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఐటి ప్రొఫెసర్ గజేంద్రనాథ్ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు ఒకరితో మరొకరు పోల్చుకోకూడదన్నారు. విద్యార్థి దశలోనే లక్ష్యలను ఏర్పర్చుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్, డైరెక్టర్లు రఘువర్ధన్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, నీలకంఠం, కరస్పాండెంట్ పోల వెంకటేశం, లెక్చరర్లు చంద్రశేఖర్, గంగయ్య, సునీత వరవలక్ష్మి, ప్రియాంక, రాజు, శ్రీకాంత్, ప్రవీణ్, సంగమేశ్వర్‌రెడ్డి, నర్సింలు, గడీల గణేశం, మూస్కన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫౌండేషన్ కోర్సు ఉచిత కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

-వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జగదీశ్

సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 20, ప్రభాతవార్త:
గ్రూప్ 1, 2 3,4 ఫౌండేషన్ కోర్సుల కొరకు ఉచిత కోచింగ్ కొరకు అర్హులైన వారు ధరఖాస్తులు చేసుకోవాలి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ జగదీశ్ తెలిపారు. ఫిబ్రవరి 1 నుంచి సంగారెడ్డి లోని టియస్‌బిసి స్టడీ సర్కిల్ నందు ఉచిత కోచింగ్‌ను ప్రారంభిస్తున్నారన్నారు. కోచింగ్ కొరకు అర్హులైన అభ్యర్థులు తమ ధరఖాస్తులు అందచేయాలన్నారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాల అభ్యర్థులు ఈ నెల 24వ తారీఖు లోగా ఆన్‌లైన్ లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5 లక్షల లోపు ఉన్న వారే ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. రిజర్వేషన్, డిగ్రీ పరీక్షలో అందుకున్న మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు. అభ్యర్థులు డిగ్రీ సర్టిఫికెట్, కుల, ఆదాయ, ఆధార్ కార్డు, పాస్‌ఫోట్ సైజ్ ఫోటోలతో ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లను ఈ నలె 27 నుంచి 30వ తారీఖు వరకు పరిశీలన చేస్తారన్నారు. నిరుద్యోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు 08455-277015ను సంప్రదించాలని అధికారి జగదీశ్ సూచించారు.

న్యాల్‌కల్ గ్రామ సభలో ఓటరు నమోదుపై సమీక్ష

న్యాల్‌కల్, జనవరి 20, ప్రభాతవార్త: ఈ నెల 22న ఓటరు నమోదు, చేర్పుల మార్పులపై శనివారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సభను నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని, ఓటులో మార్పులు, చేర్పులు ఉంటే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పంచాయితీ కార్యదర్శి రోహిత్ కులకర్ణి సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు పద్మ, జగదీశ్వరి, అంజమ్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సచ్చితానందరెడ్డి పాల్గొన్నారు.

న్యాల్‌కల్‌లో ఓటరు నమోదుపై చర్చిస్తున్న అధికారులు

మహిళల సాధికారతకు పెద్దపీట : ఎమెల్యే

రామచంద్రాపురం, జనవరి 20, ప్రభాతవార్త:
నియోజకవర్గ పరిధిలోని మహిళల సాధికారతకు తన వంతు సంపూర్ణ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని10వ వార్డు వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై తన స్వంత నిధులతో 33 మంది మహిళలకు కట్టు మిషన్లను అందచేశారు. మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి తన సొంత నిధులతో కొనుగోలు చేసిన 3 ఆటోలను యువకులకు అందచేశారు. ఈ సంరర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విజయకుమార్, కౌన్సిలర్ శ్రీశైలం, బిఆర్ఎస్

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

మున్సిపల్ అధ్యటఉలు దేవేందర్ యాదవ్, నాయకులు మల్లారెడిన, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీపాల్, చెన్నరెడ్డి, వడ్డెర సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి : ఎస్ఐ మహిపాల్‌రెడ్డి

పాపన్నపేటలో విద్యార్థులకు సూచను చేస్తున్న ఎస్ఐ మహిపాల్‌రెడ్డి

పాపన్నపేట, జనవరి 20, ప్రభాతవార్త:
విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సమయ పాలన పాటిస్తూ పెద్దలను (గురువులు, తల్లిదండ్రులు) గౌరవిస్తే తమ భవిష్యత్తు బంగారు బాటలో పయనించడం తద్యమని ఎస్ఐ మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోషకుల సమావేశానికి ఎస్ఐ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. మత్తుతో కూడిన చాకెట్ల అమ్మకాలు సాగిస్తున్నారని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు కానవస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మైనర్‌లు వాహనాలను తోలితే తోలిన బాలుడితో పాటు తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ మాట్లాడుతూ ప్రతి మాసం మూడవ శనివారం పోషకుల సమావేశం నిర్వహిస్తామన్నారు. సమావేశానికి పోషకులు హాజరై విద్యా ప్రమాణాల మెరుగుకు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు బాల బాలికలను సమాన దృష్టిలో చూడాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మీనారాయణ, ఐసీడిఎస్ సూపర్‌వైజర్ మంజుల, పాఠశాల సిబ్బంది, పోషకులు పాల్గొన్నారు.

దేవాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : చైర్‌పర్సన్ రజితవెంకన్న

హుస్నాబాద్, జనవరి20, ప్రభాతవార్త
పట్టణంలోని దేవాలయాలతో పాటు వారి పరిసరాలను ప్రజలు, భక్తులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. శనివారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని 17వ వార్డులో స్వచ్ తీర్థ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్నతో పాటు కమిషనర్ రాజశేఖర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు, సిబ్బందితో కలసి దేవాలయంతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కొంకటి నళినిరవి, బోజు రమాదేవి రవిందర్, కోమటి స్వర్ణలత, పురుక భాగ్యరెడ్డి, పున్న లావణ్య సది, మ్యాదరబోయిన వేణుయాదవ్, శ్రీనివాస్, గోవిందు రవి, దొడ్డి శ్రీనివాస్, రాజు, కల్పన, సరోజన, రత్నమాల రవిందర్, వల్లపురాజు, మిర్యాల రమేష్, బోజ్జ హరీష్, వాల

దేవాలయాన్ని శుభ్రం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

సుప్రజనవీన్‌రావు, కోఆప్షన్ సభ్యులు ఎండి అయూబ్, శంకర్‌రెడ్డి, శ్రీలత, లలితతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సమయ పాలన పాటిద్దాం-పెద్దలను గౌరవిద్దాం : న్యాయమూర్తి సూరి కృష్ణ

ఆచార్య డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సులు మాట్లాడుతున్న న్యాయమూర్తి సూరి కృష్ణ

జహీరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:
సమయ పాలన పాటిస్తూ క్రమ శిక్షణతో రోజులు గడుపుతూ పెద్దలను (గురువులు, తల్లిదండ్రులు) గౌరవిస్తే భవిష్యత్తు బంగారు బాటలో పయనించడం తథ్యమని సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో మండల లీగల్ సెల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ మాట్లాడుతూ ఫోక్సో, సమాచార హక్కు, మోటారు వాహనాల, జువైనైల్ జస్టిస్ యాక్ట్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సేవా సహాయంపై విద్యార్థులకు వివరించారు. లైసెన్సు లేకుండా వాహనాలు తోలితే తోలిన వారితో పాటు తల్లిదండ్రులు కూడా శిక్షలకు గురవుతారన్నారు. బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైన కానవస్తే స్థానిక తహసీల్దార్‌కు, పోలీసు అధికారులకు, మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయాల్లో, 1098కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో ఏజిపి శ్రీనివాస్‌రెడ్డి, న్యాయవాదులు శ్రీనివాస్ ఖన్నా, గోపాల్, రుద్రయ్యస్వామి, బుజ్జమ్మ, మహేష్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, కళాశాల ప్రిన్సిపాల్ వి హరికుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికులు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

-టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి

కార్మికుల రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది

హుస్నాబాద్, జనవరి19, ప్రభాతవార్త
రాష్ట్రంలోని ప్రజలతో పాటు కార్మికులు ఆరోగ్యంగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి అన్నారు. శనివారం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు 200ల మందికి పైగా హమాలీ కార్మికులకు వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్మికుల ఆరోగ్యం పట్ల మంత్రి తీసుకున్న చొరవ పట్ల హమాలీ కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైద్య పరిక్షల్లో పాల్గొన్న టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం కార్మికులతో సమావేశమైన మంత్రి పొన్నం వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటానని హామీ ఇచ్చి నేడు రెండు వందల పైచిలుకు కార్మికులకు వైద్య పరీక్షలు చేయించి మందులు ఇప్పించారన్నారు. కష్టపడి పని చేసే కార్మికులు బాగుంటేనే వారి కుటుంబాలు క్షేమంగా ఉంటాయని ప్రభుత్వం వారి ఆరోగ్యం పై ప్రత్యేక ప్రొఫేల్ తయారు చేసి, వారికి అవసరమైన మందులు, చికిత్స అందిస్తుందన్నారు. భవిష్యత్తులో సైతం కార్మికుల ఆరోగ్యం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుందన్నారు.

ఆలయాల పరిసరాలు పరిశుభ్రం

నండే మార్కెట్ వద్ద ఆంజనేయస్వామి ఆలయ పరిసరాలను పరిశుభ్రం చేయిస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, జనవరి 20, ప్రభాతవార్త:
ఈ నెల 22న ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలో శ్రీరామ్ లల్లా ప్రాణ ప్రతిష్టమహోత్సవాన్ని పురస్కరించుకుని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని నండే మార్కెట్ వద్ద కొలువున్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయ పరిసరాలను శనివారం జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందితో పరిశుభ్ర కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ కనుసన్నలో ఆలయ పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ మాట్లాడుతూ 22న ఆలయంలో ప్రత్యేక పూజా కార్యమ్రాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. విగ్రహ ప్రాణ ప్రతిష్ట ప్రత్యక్ష ప్రసారాలను ప్రతి ఒక్కరు వీక్షించి పునీతులు కావాలన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు ప్రొద్దుటూరు లక్ష్మణ్, మావీన్ గౌడ్, మంగలి మాణయ్య, చాకలి నర్సింహా, కుమ్మరి బాలయ్య, వనం అంజయ్య, చంద్రకళ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయాన్ని శుద్ధి చేసిన బిజెపి నాయకులు

ఆలయాన్ని శుభ్రం చేస్తున్న బిజెపి నాయకులు

హుస్నాబాద్, జనవరి20, ప్రభాతవార్త
భారత ప్రధాని నరేంద్రమోడీ ఆదేశాల మేరకు శనివారం రోజున అయోధ్యలో శ్రీరామ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో బాగంగా స్వచ్ తీర్థ్ కార్యక్రమంలో హుస్నాబాద్ బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్‌లో హనుమాన్ ఆలయాన్ని శుద్ధి చేయడంతో పాటు ఆలయ ప్రాంగణంలోని చెత్తను శుభ్రం చేసి ఆలయాన్ని నీటితో కడిగినట్లు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 22న రామచంద్ర ప్రాణా ప్రతిష్టను పురస్కరించుకుని దేశంలోని భక్తులందరూ ఈ వేడుకలు తమ ఇండ్లలో ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, నాయకులు తోట స్వరూప, సమ్మయ్య, బొప్పిశెట్టి భీమేశ్వర్, రాజేందర్, నాగార్జున, వెంకటేష్, చారీ, ప్రకాష్, నరేష్, అశోక్, సందీప్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు సర్పంచ్ ఆర్థిక సహాయం

అక్కన్నపేట, జనవరి20, ప్రభాతవార్త
మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన కోలుగురి లచ్చవ్వ శనివారం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న సర్పంచ్ గద్దల రమేష్ వారి అంత్యక్రియలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కరణలకు రూ 5వేల ఆర్థిక సహాయం అందించారు. గ్రామస్థులు ఎవరు మరణించిన దహన సంస్కరణలు గ్రామంలోనే నిర్వహిస్తే వారికి సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కనుకమ్మ, కొమురయ్య, మల్లయ్య, మైసయ్య ,మల్లయ్య, శ్రీనివాస్, రాము, చందు, పర్వరాములుతో పాటు తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

విద్యార్థుల హాల్‌టికెట్లు పరిశీలిస్తున్న దృశ్యం

హుస్నాబాద్‌టౌన్, జనవరి20, ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష కేంద్రం హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేయగా నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని మండల విద్యాశాఖ అధికారి దేశిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రవేశ పరీక్షకు హుస్నాబాద్ మండల వ్యాప్తంగా 232 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 145 మంది హాజరుకాగా 87 మంది గైర్హాజరయ్యారన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 7000 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఉమ్మడి జిల్లాలో 80 మంది విద్యార్థులకు ప్రవేశం లభించనున్నట్లు స్పష్టం చేశారు.

29న ఖమ్మంపల్లి పిపిలో ఎస్ఎంసి ఎన్నికలు

-పోషకులతో ప్రధానోపాధ్యాయులు ఖంరోద్దిన్

ఖమ్మంపల్లి ప్రాథమిక పాఠశాలలో తల్లిండ్రుల సమావేశం

మునిపల్లి, జనవరి 20, ప్రభాతవార్త:
ఈ నెల 29వ తారీఖున మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యా కమిటి ఎన్నిక (ఎస్ఎంసి)లు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యండి ఖంరోద్దిన్ అన్నారు. శనివారం పాఠశాలలో పోషకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మహ్మద్ ఖంరోద్దిన్ మాట్లాడుతూ విడుదల చేసిన ఓటరు జాబాతిపై (విద్యార్థుల తల్లి/తండ్రి/సంరక్షులు) అభ్యంతరాలు ఉంటే చుప్పుకోవాలని, తుది ఓటరు జాబితాను ఈ నెల 24న ప్రకటిస్తామన్నారు. 29న ఉదయం 7గంటల నుంచి మద్యాహ్నం 1 గంట వరకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎన్నికైన సభ్యులతో కమిటి చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎన్నుకుంటారన్నారు. విద్యా ప్రమాణాల మెరుగుకు ఎన్నికల్లో ఓటర్లు పాల్గొనాలని ఖంరోద్దిన్ సూచించారు. కార్యక్రమంలో పోషకులు, ఉపాధ్యాయులు వినయ్‌కుమార్, గోపాల్, ప్రీతి, పిటిఎస్ యాదయ్య పాల్గొన్నారు.

ఆలయాల్లో నగర సంకీర్తన

సదాశివపేట ఆలయంలో నగర సంకీర్తనలో పాల్గొన్న భక్తులు

సదాశివపేట, జనవరి 20, ప్రభాతవార్త:
అయోధ్య రామ మందిర తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలో జనవరి 2వ తారీఖున ప్రారంభమైన నగర సంకీర్తన కార్యక్రమం పట్టణంలో ఉత్సాహ భరితంగా భక్తి శ్రద్ధలతో కొనసాగుతోంది. శనివారం పట్టణంలోని గురునగర్ కాలనీలోని పాత పెరుమల హనుమాన్ మందికం నుంచి నగర సంకీర్తన ప్రారంభించి పట్టణంలోని ప్రతి ఆలయానికి చేరుకుని ఆలయంలో రెండు మార్లు హనుమాన్ చాలసీను పఠించి శ్రీ రామ నామ జపాన్ని స్మరిస్తూ ప్రియదర్శిని కాలనీలోని హనుమాన్ మందిరం గుండా గురునగర్ కాలనీలోని భవాని మందిరం ఆలయం వద్ద నగర సంకీర్తన కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. ఈ సందర్భంగా రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు రామచంద్రమూర్తి మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్యలో బలరాముడి ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని ప్రతి ఇంటిపై కాషాయ జండాలను ఆవిష్కరించుకుని గడప గడపకు, ఆలయాలకు మామిడి ఆకుల తోరణాలు కట్టుకుని అలంకరించుకోవాలన్నారు. ఆలయాల్లో నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు విధిగా పాల్గొనాల ని సూచించారు. సాయంత్రం వేళలో ప్రతి ఇంటి వద్ద దీపాలను వెలిగించుకోవాలన్నారు.

22న ప్రభుత్వం సెలవు ప్రకటించాలి : పిఆర్‌టియు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :
వందల యేండ్ల వివాదం ముగిసి దేశవ్యాప్తంగా అనందంగా అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో ఈనెల 22న అయోధ్యలో రాముని ప్రతిష్ట సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని పిఆర్‌టియు జిల్లా శాఖ అధ్యక్షులు అదరాసుపల్లి శశిధర్‌శర్మ, ప్రధాన కార్యదర్శి మల్లుగారి ఇంద్రసేనారెడ్డిలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అయోధ్యలో రాముని ప్రతిష్ట ఉన్నందున గ్రామాల్లో, కాలనీల్లో, ఇండ్లల్లో పూజా కార్యక్రమాల్లో సామూహిక వేడుకల్లో పాల్గొనడానికి వీలుగా సెలవు ప్రకటించాలని వారు కోరారు. రామాలయ ప్రతిష్ట రాజకీయాలకు అతీతంగా దేశ ప్రజలందరూ జరుపుకుంటున్న గొప్ప పండుగ అన్నారు. రాజకీయ కోణంలో కాకుండా హైందవుల విశ్వాసంగా చూడాలన్నారు. హిందువుల అరాధ్య దైవం రాముని ప్రతిష్ట గొప్ప కార్యక్రమం కావడంతో ప్రభుత్వం సానుకూలంగా అలోచించి సెలవు ప్రకటించాలన్నారు.

కార్యకర్తల సమిష్టి కృషితోనే హ్యాట్రిక్ విజయం

-పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

చిలుకూరు బాలాజీ ఆలయానికి పాదయాత్రను జండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మమిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, జనవరి 20, ప్రభాతవార్త:
కార్యకర్తల సమిష్టి కృషితోనే తను ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధ్యమయిందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గూడెం మహిపాల్‌రెడ్డి మూడవ మారు ఎమ్మెల్యేగా విజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ వార్డు సభ్యులు చిట్టి ఉమేష్ ఉస్మాన్ నగర్‌లోని హనుమాన్ ఆలయం నుంచి చిలుకూరి బాలాజీ ఆలయం వరకు పాదయాత్రను ప్రారంభించగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాదయాత్రను జండా ఊపి ప్రారంభించారు. అంతకు ముందు ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్ఓసి అందచేసిన ఆవుల రాజిరెడ్డి

ఎల్